## అసైన్మెంట్ భూముల సమస్యలు పరిష్కారం



**చౌడాపూర్ అక్టోబరు26,ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో ఆర్డీఓ వాసు చంద్ర అసైన్మెంట్ భూముల రైతులతో సమావేశం నిర్వహించారు.ఆర్డీవో వాసుచంద్ర మాట్లాడుతూ సర్వే నెంబరు 208 గల భూ సమస్యలను అతిత్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని 208 సర్వే నెంబర్ గల భూమిని పరిశీలించి, అసైన్మెంట్లోని 80 మందికిపైగా ఉన్న రైతుల వివరాల ఆధారంగా నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ ప్రభులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లటి అశోక్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మాజీ జడ్పీటిసి రాందాస్,యువ నాయకులు మరం రాజశేఖర్, వెంకట్ పాల్గొన్నారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసుల లక్ష్యం
### చేవెళ్ల ఏసిపి కిషన్‌గౌడ్

**షాబాద్, అక్టోబరు 26, (ప్రభాతవార్త) :** ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని చేవెళ్ల ఏసీపీ కిషన్‌గౌడ్ అన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా షాబాద్‌లో సీఐ కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఎంఎస్ గార్డెన్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ వారు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో 205మంది రక్తదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....రక్తదాన శిబిరాలు నిర్వహించి ఆపదలో ఉన్న వారిని ఆదుకుని, ఎంతోమంది ప్రాణాపాయంలో ఉన్న వారికి అవసరమైన రక్తాన్ని అందించాలన్నారు. ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే పనులు చేపట్టాలన్నారు. ప్రాణాలకు తెగించి సేవలందించే పోలీసులకు నేరాల అదుపుకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు నవీన్‌రెడ్డి, సతీష్‌కుమార్, పోలీస్ సిబ్బంది, మండల యువకులు, రక్తదాతలు పాల్గొన్నారు.

# ఇద్దరూ ఇద్దరే..

**ఒకే గ్రామం నుంచి ఎంపికైన ఎమ్మెల్యేలు**

**షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు బీష్వ కిష్టయ్య, బక్కని నర్సింహులు**

**పాలనలో ఇద్దరిదీ ప్రత్యేక చరిత్ర**



షాద్‌నగర్‌లో స్కూటీపై కలిసి తిరుగుతున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు

**షాద్‌నగర్, అక్టోబరు 26, ప్రభాతవార్త, :** విద్యార్థి వయసులోనే ఇద్దరు చొక్కా వేసుకొని రాజకీయాల వైపు అడుగులు వేశారు. అంచలంచలుగా ఎదిగి ఎమ్మెల్యేలుగా పాలన మొదలుపెట్టారు. పాలనలో తమదైన ముద్ర వేసి ప్రజల మన్ననలు పొందారు. అన్నింటికీ మించిన విశేషం. ఈ ఇద్దరు ఒకే గ్రామానికి చెందిన వారు కావడం. అవును మనం చెప్పుకుంటున్నది షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు బీష్వ కిష్టయ్య, బక్కని నర్సింహులు గురించి.. చాలా రోజుల తర్వాత ఒకే వాహనంపై దర్శనం ఇవ్వడం ఆసక్తిని రేపుతున్న అంశం. దీని గురించి క్లుప్తంగా చెప్పుకోవాలంటే..

**ఈ ఇద్దరి కథ..**

ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు బీష్వ కిష్టయ్య, బక్కని నర్సింహులు షాద్‌నగర్ పట్టణానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో హైదరాబాద్ రోడ్డులో గల లింగారెడ్డిగూడ గ్రామంలో పుట్టి పెరిగిన ఈ ఇద్దరు రాజకీయంగా ఇంతింతై ఎదిగి ఐదేళ్ల కాలం శాసనసభ్యులుగా కూడా పనిచేశారు. ఇద్దరిలో పెద్దవాడైన బీష్వ కిష్టయ్య 50వ దశకంలో విద్యార్థి దశలో ఉండగానే కాంగ్రెస్ పార్టీలో చేరి విద్యార్థి నాయకుడిగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. 1968–70 మధ్యన జరిగిన తెలంగాణ పోరాటంలో స్థానికంగా యువతను వేదికపైకి తెచ్చి పోరాడటంలో ఈయన ముందున్నారు. దీనిని మెచ్చిన అధిష్ఠానం ఆయన నాయకత్వాన్ని గుర్తించింది. ఫలితంగా 1978లో ఆయనకు పార్టీ టికెట్ ఇచ్చి గౌరవించింది. ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆయన 1978 నుంచి 1983 వరకు ఎమ్మెల్యేగా పనిచేశారు. తర్వాత కాలంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమానికి ఆకర్షితుడై టీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గెలుపుకు రెండుసార్లు కృషి చేశారు. ఇక బక్కని నర్సింహులు విషయానికి వస్తే.. వివేకానంద సేవా సమితి ద్వారా యువకుడిగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన తెలుగుదేశం పార్టీలో కీలక పాత్ర నిర్వహించారు. యువకుడిగా చురుకుగా వ్యవహరిస్తున్న ఆయనను గుర్తించిన పార్టీ వ్యవస్థాపకుడు ఎన్.టి.రామారావు 1994లో ఆయనకు టికెట్ ఇచ్చి గౌరవించారు. ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యేకు రాని రికార్డు మెజార్టీతో 45 వేల పైచిలుకు ఓట్లతో అప్పటి చిన్న నీటి పారుదలశాఖ మంత్రిగా ఉన్న శంకర్ రావును ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతుండడం విశేషం. ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా, పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు. సాక్షాత్తూ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఎన్.టి. రామారావు, చంద్రబాబు తర్వాత ఆ పగ్గాలను అధ్యక్ష స్థాయిలో చేపట్టిన ఏకైక నాయకుడు బక్కని నర్సింహులు.

**నేటికీ ప్రజల్లోనే..**

గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరిగిన ఈ ఇద్దరు ప్రజల్లో ఇట్టే కలిసిపోయే నాయకులు. ఎక్కడ ఎప్పుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా తామున్నామంటూ ముందడుగు వేస్తూ ప్రజల తరుపున పోరాడడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఇదే క్రమంలో ఎల్లప్పుడు చెరువులు, కుంటలు కబ్జాలు కాకుండా నీటి వనరులను ఆక్రమించుకుండా ఎక్కడ ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా నీటి వనరులను కాపాడడంలో బక్కని నర్సింహులు అండ వేసిన దెబ్బ. తెలుగుదేశం రాజకీయాల్లో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. పార్టీ పరంగా తమ దారులు వేరైనా బీష్వ కిష్టయ్య, బక్కని నర్సింహులు ఇద్దరు ఒకే గ్రామానికి చెందిన వ్యక్తులుగా, బావ బామ్మర్ది అని సంబోధించుకుంటూ స్నేహితులుగా, బాధ్యత గల నాయకులుగా పదవులు, పార్టీలకు అతీతంగా ప్రజల తరుపున పోరాటం చేస్తామని చెబుతున్నారు. లింగారెడ్డిగూడ గ్రామానికి కూడా పెద్ద దిక్కుగా ఈ ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నారు. వారంటే ప్రజలకు అపారమైన గౌరవం.

# మూసీ పునరుజ్జీవానికి సిఎం రేవంత్‌రెడ్డి కృషి : వజ్రేశ్



ప్రజాచైతన్యయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మూసీ పునరుజ్జీవ అవగాహన యాత్రలో భువనగిరి ఎంపీ, ఎమ్మెల్యేలతో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**ఘట్‌కేసర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మూసీనది పునరుజ్జీవనం కోస ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషికి అన్నివర్గాల ప్రజలు మద్దతు పలకాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ ఎదులాబాద్ నుంచి 'చలో పిలాయిపల్లి–మక్త అనంతారం' పిలుపుతో శనివారం మూసీనది వరకు ఘట్‌కేసర్ ఉమ్మడి మండలం నుంచి కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరి నియోజకవర్గం పోచంపల్లి మండలం పిలాయిపల్లి చౌరస్తా నుంచి యాదాద్రిభువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండలం మానాయకుంట గ్రామం వరకు మూసీ పునరుజ్జీవ అవగాహన యాత్ర నిర్వహించగా ఆదివారం తొలిసభ జరుగుతుంది. ఈసందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిదులు, పార్టీ నాయకులు ఎదులాబాద్ మక్తఅనంతారం సమీపంలోని మూసీ నది వంతెన వద్దకు వెళ్లి ప్రజాచైతన్యయాత్ర ప్రారంభంలో పాల్గొన్నారు. మూసీ పునరుజ్జీవనం చేద్దాం..రైతులు, కులవృత్తుల బంగారు భవిషత్యత్తుకు బాటలు వేద్దాం, మూసీ పరివాహక రైతాంగాన్ని కాపాడుకుందాం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ కొద్దిదూరం వరకు పాత్ర నిర్వహించారు. వంతెన వద్ద భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశ ంలు పాల్గొని మూసీనది పాతవంతెనపై కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, మహిళలతో కలిసి మూసీ పునరుజ్జీవ అవగాహన ప్రజాచైతన్యయాత్రను ప్రారంభించారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, పీర్జాదిగూడ మేయర్ అమర్‌సింగ్, ఉపమేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, గడ్డిఅన్నారం ఎఎంసీ డైరక్టర్ చిలుకూరి మచ్చేంధర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, మండల, మున్సిపాలిటీల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మామిండ్ల ముత్యాలుయాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మెట్టు నర్సింహ్మా, బర్ల రాధాకృష్ణ, మెట్టు గణేశ్‌యాదవ్, కౌన్సిలర్ కడుపోల్ల మల్లేశ, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచులు నానవత్ రూప్‌సింగ్‌నాయక్, మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ డైరక్టర్లు గాయరు విశ్వనాథం, బొక్క ప్రభాకర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్‌రావు, బింగి యుగంధర్‌గౌడ్, సల్లూరి నర్సింగ్‌రావు, కొరుబోతు నాగరాజు, అనిగళ్ల యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఉల్లి అంజనేయులు, అంజిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కట్ట అంజనేయులు, కంచర్ల వెంకట్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, ఓంప్రకాష్, శివాజీనాయక్, వినోద్‌కుమార్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



దీపావళి సందర్భంగ క్రాకర్స్ షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన సిఐ శ్రీనాథ్,పాల్గొన్న ఎస్ఐలు, సిబ్బంది

**క్రాకర్స్‌షాపుల నిర్వాహకులకు పోలీసుల అవగాహన**

**శామీర్‌పేట, అక్టోబరు 26, ప్రభాతవార్త**

దీపావళి సందర్భంగ ఏర్పాటు చేసే క్రాకర్స్ (టపాకాయలు) షాపుల నిర్వాహకులు ప్రమాదాలు జరగకుండ ఉండటానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తంగ ఉండాలని శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ సూచించారు. శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో శామీర్‌పేట పోలీస్‌స్టే షన్ పరిధిలోని వివిధ గ్రామాల క్రాకర్స్ షాపుల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై పోలీసులు అవగాహన కల్పించారు.

క్రాకర్స్ షాపుల వద్ద ప్రమాదం జరగకుండ ఉండటానికి ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలను అరికట్టటానికి నీటిని, ఇసుకను, అగ్నిమాపకం ఫైర్ ఇస్టింగ్‌షేర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. క్రాకర్స్ కాల్చే సమయంలో ట్రాఫిక్ అంతరాయం కాకుండ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నిర్వాహకునితో క్రాకర్స్ ఏర్పాటు, అమ్మకాలు విషయంలో నిర్వాహకులతో సిఐ శ్రీనాథ్ మాట్లాడారు. వారి సమస్యలను కూడ తెలుసుకున్నారు. టపాసులతో ప్రమాదాలు జరగకుండ చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, దీపావళి పండుగను ప్రశాంతంగ జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వారితో పాటు శామీర్‌పేట ఎస్ఐలు హారిక, పర్శరామ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం



సీఎంకు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్,అక్టోబర్ 26ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనలో సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఎంకు ఘన స్వాగతం పలికారు.శనివారం నారాయణపేట్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూర్ మండలం పర్యటన అనంతరం హెలిక్యాప్టర్‌లో కొడంగల్‌కు చేరుకోవడంతో ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి పూలబొకెతో సీఎంకు స్వాగతం పలికారు.అనంతరం కాంగ్రేస్ నాయకులు మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి,కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,పీసీసీ సభ్యులు ఎండీ.యుసూఫ్,యుజవన కాంగ్రేస్ జాతీయ కోఆర్డీనేటర్ కృష్ణంరాజు,పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్,మున్సిపల్ వైస్ చైర్మేన్ ఉషారాజేందర్,మాజీ జడ్పీటీసీ ఎన్నుల భాస్కర్,మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి,శంకర్‌నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ తదితరులు సీఎంకు స్వాగతం పలికారు.అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గాన బొంరాస్‌పేట్ మండలంలోని రేగడిమైలారం గ్రామానికి చేరుకొని దివంగత కాం గ్రేస్ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్‌కు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి హెలిక్యాప్టర్‌లో హైద్రాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.సీఎం వెంట తాండూర్,పరిగి,చెవేళ్ళ ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్‌రెడ్డి, రాంమెహన్‌రెడ్డి, కాలె యాదయ్య తదితరులున్నారు.

## పరిగిలో నకిలీ వైద్యుల క్లినిక్‌లు సీజ్

**పరిగి అక్టోబరు26,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో తెలంగాణ వైద్య మండలి సభ్యులు పలు ప్రైవేట్ క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరిగిలో ఆరు నకిలీ వైద్యులు సెంటర్‌లపై తనిఖీలు నిర్వహించి అర్హత లేకుండా వైద్య చేస్తూ,ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడు తున్న నకిలీ వైద్యులు పిఎంసిలను గుర్తించి తగు ఆధారాలు, ఉపయోగిస్తున్న మందులని సేకరించారు.పరిగిలో తనిఖీల విషయం సామాజిక మాద్యమాల ద్వారా తెలుసుకున్న మరికొందరు నకిలీ వైద్యులు తాళాలు వేసి పరారయ్యారు. నకిలీ వైద్యులపైన ఎన్ఎంసి చట్టం 34,54 ప్రకారం కేసు నమోదు చేస్తామని ,సంవత్సరం పాటు జైలు శిక్ష లేదా 5లక్షల వరకు జరిమానా వేసే అవకాశం ఉందని వైస్ చైర్మన్ డా.శ్రీనివాస్ తెలియజేశారు.ఆర్ఎంపి నకిలీ వైద్యుల అందరిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,సెంటర్‌లని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం సీజ్ చేయాలని వికారాబాద్ జిల్లా వైద్యాధికారికి సిఫార్సు చేయనున్నట్లు చైర్మన్ డా.మహేష్ కుమార్ తెలియజేశారు.ఈ తనిఖీలలో టిజిఎంసి అకాడమిక్ కమిటీ చైర్మన్ డా.ఆనంద్ సభ్యుడు,డా.విష్ణు, డా.ఇమ్రాన్ అలీ,కో ఆప్షన్ సభ్యులు,ఫణి,డా.అరుంధతి సాయి.డా.విజయ్, డా. రాజీవ్, వికారాబాద్ ఐఎంఎ జిల్లా అధ్యక్షుడు డా.సాధు సత్య ప్రసాద్, సెక్రటరీ శ్రీకాంత్, మధుసూదన్‌లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్ల పై అభ్యంతరాల స్వీకరణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** తెలంగాణలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాశాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన పార్టీల నుండి, ప్రజల నుంచి సమర్పణలు, అబ్యర్ధనలు, సలహాలు,అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల18 నుంచి నవంబర్ 13 వరకు అన్ని కార్యాలయ పని దినాలలో బి.సి. కమిషన్ కార్యాలయం, ఖైరతాబాద్ లో బహిరంగ విచారణ జరుపనున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుల బృందం నవంబర్ 7న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల ండి సాయంత్రం 4 గంటల వరకు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నట్లు పేర్కొన్నారు. ఆయా కులాల స్థితిగతులపై కమిషన్ బృందానికి వ్యక్తులు, నమోదిత, నమోదుకాని అసోసియేషన్ల నుంచి వారి వాదనలకు మద్దతుగా, వారి వద్ద ఉన్న సమాచారం, మెటిరియల్, సాక్షాలను వారి సంబదిత కేసులను పేర్కొనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాశాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అబ్యర్ధనలు, సలహాలు, అక్షేపనలను సభ్యుల ముందు హాజరై తెలియజేయాలని సూచించారు. ఈ నోటిఫికేషన్ కు సంబందించిన పూర్తి సమాచారం సంబంధిత వెబ్ సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.



మున్సిపల్ కార్మికులకు బియ్యం అందజేస్తున్న ఎమెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు

## ప్రతి ఒక్కరు దానగుణాన్ని కలిగి ఉండాలి
### ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 26) :** ప్రతి ఒక్కరు దాన గుణాన్ని కలిగి ఉండాలని, కష్ట కాలంలో ఇతరులకు సేవ చేయడం గొప్ప విషయమే అవుతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 25వ వార్డు కౌన్సిలర్ గడ్డం మాధురి నందకిశోర్ రాబోయే దీపావళి పండగను పురస్కరించుకొని, 25వ వార్డులో సేవలం చేదించే మున్సిపల్ కార్మికులకు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ల చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం, జత బట్టలను అందజేశారు. అనంతరం వారు నందకిశోర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, కానుగు అంతయ్య, రేటికల్ నందీశ్వర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు బెజుగం రమేష్, యంసాని శ్రీనివాసులు, పెద్ది రాము, గడ్డం ఆంజనేయులు, అశోక్, పోశెట్టి శ్రీశైలం, తిరుపతయ్య, ఎల్కుర్తి వీరేష్, ఆర్ఎంపీ సుజిత్, ప్రకాష్‌గౌడ్, బహదూర్ గూడ శ్రీనివాసులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి రాష్ట్ర నాయకులను కలిసిన తాండూరు నేతలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినటర్, డిప్యూటీ మేయర్ బోడపట్ల ఈశ్వర్‌ను తాండూరు కు చెందిన ఇబ్రం శేఖర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం కోసం, జిల్లాలో పార్టీ పటిష్టత కోసం చర్చించడం సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన తెలిసారు. మహాత్మ జ్యోతిబాపూలే రాజకీయ ఉద్యమకారులని, బీసీ లు అందరూ మహాత్మా జ్యోతిబాపూలే వారసులుగా రాజ్యాధికార దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యమూర్తి, ఆంజాద్, నరేందర్ ముదిరాజ్, ప్రవీణ్, గుజ్జారి మహేందర్,కృష్ణయ్య గౌడ్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలకు తుర్కపల్లి విద్యార్థుల ఎంపిక



**శామీర్‌పేట, అక్టోబరు 26, ప్రభాతవార్త**

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలకు తుర్కపల్లిలోని విజేత టెక్నో స్కూల్ నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ స్కూల్ చైర్మన్ జేడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలోని విజేత టెక్నో స్కూల్‌లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థులను చైర్మన్ రాంరెడ్డి,కరస్పాండెంట్ రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీలత, పిఇటి ప్రశాంత్,పలువురు ఉపాద్యాయులు అభినందించారు. స్కూల్ గేమ్స్ ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు స్కూల్ విద్యార్థులు ఎంపిక కావటం సంతోషంగ ఉందని చైర్మన్ రాంరెడ్డి పేర్కొన్నారు. క్రీడారంగంలో మరింత రాణించాలని ప్రతిభను చాటాలని, రాష్ట్ర,జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించాలని ఆయన సూచించారు. ఈ నెల 25వ తేదీన వికారాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి రంగారెడినడ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో అండర్–17బాలుర విభాగంలో వై.జస్వంత్, అంకుష్‌రెడ్డి, అండర్–14 బాలికల విభాగంలో అక్షిత, శ్రావణిలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 28,29,30తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో వీరు పాల్గొనటం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల తరపున అభినందించారు. దీనిలో చైర్మన్ రాంరెడ్డితో పాటు కరస్పాండెంట్ రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీలత, పిఇటి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ గ్రంథాలయాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం

**షాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** షాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు.శనివారం షాబాద్ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటంరీ మనోజ్‌తో కలిసి సందర్శించారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి ప్రహారీ గోడ లేదని గ్రామస్థులు చెప్పడంతో వెంటనే ప్రహారీ గోడ ఏర్పాటు చేస్తామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన బండాగారం గ్రంథాలయమని, త్వరలోనే షాబాద్ గ్రంథాలయాన్ని ప్రారంభించిన అందరికి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ ఆశోక్, నాయకులు రాహుల్, అక్తర్‌పాష, అన్వర్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం



నర్సిరెడ్డి చిత్రపటానికి నివాళ్ళులర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,అక్టోబరు 26,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శనివారం కొడంగల్ నియోజకవర్గంలో ఇటివల మృతి చెందిన కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం గ్రామంలో నర్సిరెడ్డి, మద్దూర్ మండల కేంద్రంకు చెందిన సతీష్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళ్ళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం వారి కుటుంబసభ్యులు,భార్యపిల్లలను పరామర్శించి ధైర్యం చెప్పారు. మొదట సీఎం హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వార మద్దూరు మండల కేంద్రంకు చెరుకొని సతీష్ స్వగృహంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంకు హజరై సతీష్ కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభుతిని తెలియజేశారు.ఈ సందర్భంగా సతీష్ భార్య తన ఇద్దరు కుమారుల ఉన్నత చదువుల కోసం సహయంచేయాలని ముఖ్యమంత్రిని కోరడంతో అందుకు సీఎం సానుకులంగా స్పందించడం జరిగింది. మద్దూరు మండల కేంద్రం నుండి హెలికాప్టర్ ద్వార సీఎం కొడంగల్ మండల కేంద్రం చేరుకోని రోడ్డుమార్గం ద్వార కట్టుదిట్టమైన భద్రతతో బొంరాస్‌పేట్ మండలం రేగడిమై లారం చేరుకున్నారు.అక్కడ కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి ఈ నెల 22న మృతిచెందడంతో సీఎం వారి ఇంటికి వెళ్ళి నర్సిరెడ్డి చిత్రపటంకు పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేసి కుటుంబసభ్యులను పరామర్శించి మీకు నేను అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. రేగడిమైలారం నుండి రోడ్డుమార్గంలో కొడంగల్ తిరుగుప్రయాణంలో కాంగ్రేస్‌పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలను పలకరిస్తు కొడంగల్‌లో ఉన్న హెలా కాప్టర్ దగ్గరకు వెళ్ళి అక్కడి నుండి హైదరాబాద్‌కు హెలికాప్టర్‌లో బయలుదేరివెళ్ళారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,డిఎస్‌పి కరుణ సాగర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి,నందారం ప్రశాంత్, మండల కాం గ్రేస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిసి కెమెరాల కోసం లక్ష రూపాయలు అందజేసిన ఉప్పల వెంకటేష్

**తలకొండపలి,అక్టోబరు 26ప్రభాతవార్త** తలకొండపల్లి మండల కే ంద్రం లో సిసి కెమెరాలు లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తలకొండపల్లి గ్రామ ప్రధాత మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్‌కు ఒక లక్ష రూపాయల సిసి కెమెరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కండె జగదీశ్వర్ తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జోతయ్య పెరుమళ్ల ఆంజనేయులు సింగిల్ విండో డైరెక్టర్ పోతుగంటి యాదయ్య కటికల శేఖర్ మాజీ ఎంపిటిసి జంగయ్య చలిచీమల మల్లేష్ పోతు గంటి మల్లేష్ పేరుమల శ్రీను పొన్నగం టి రవికుమార్ విటల్ పోతు గంటి వెంకటయ్య దశరథ నూకం కోటేశ్వర్ కటికల పాండు కటికెల మధు రొయ్యల యాదయ్య ఇటమోని సత్తయ్య ఇటమోని వెంకటేష్ బొజ్జం మల్లేష్ బొజ్జం మహేష్ శ్రీరాములు మహేష్ ప్రశాంత్ డాక్టర్ రవి దీప్లా కర్ల పి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీబాలుర, బాలికల పాఠశాలలను సందర్శించిన అధికారులు

**తలకొండపలి,అక్టోబరు 26ప్రభా తవార్త** ఎస్సీ బాలుర వసతిగృ హం మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను మండల అధికారులు ఆకస్మికంగా శనివారం సందర్శించడం జరిగింది. వసతి గృహంలో డైనింగ్ రూం, స్టాక్ రిజిస్టర్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూ చించడం జరిగింది. ఈ తనిఖీల్లో శ్రీ ముత్యాలు మండల ప్రత్యేక అధికారి శ్రీశ్రీకాంత్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

### దార లింగం ఏకుల వెంకటయ్య

**నందిగామ,అక్టోబరు 26ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరగకుండా అందరూ ఏకతాటిపైకి వచ్చి సంఘటితం కావలసిన అవసరం వచ్చిందని నందిగామ అంబేద్కర్ సంఘం నాయకులు ఏకుల వెంకటయ్యలు పిలుపునిచ్చారు. ఈ నెల 27న నాగర్‌కర్నూల్ పివిరావు సభ ప్రాంగణాల్లో జరిగే మాలల ఆత్మ గౌరవ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం శనివారం మండలం లో వారు మాలలను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువగా ఉందని రాజకీయంగా వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని దుష్ప్రచారం జరుతుందన్నారు. దీనిని అందరూ ఖండించాలన్నారు. అన్నదమ్ముల వలే ఉండే మాల మాదిగల మ ధ్య రాజకీయ పబ్బం గడపడానికి చిచ్చుపెట్టి భారత రాజ్యాంగ సిద్ధాంతాలను కాలరాస్తున్నారని ఇలాంటి దుశ్చర్యలను తిప్పి కొట్టడానికి మాల సోదరులు ముందుకు రావాలన్నారు. ఆదివారం జరిగే హలో మాల చలో నాగర్‌కర్నూల్ మాలల ఆత్మీయ సమ్మేళనానికి అంబేద్కర్ వాదులు మాల ఉద్యోగస్తులు మాల జాతి బిడ్డలు మాల సంఘాల నాయకులు మాల బంధువులు వేలాదిగా తరలివచ్చి మాలాల ఆత్మగౌరవ సభను విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ప్రభయ్య ఏకుల జంగయ్య అంజయ్య దార సురుష్ బిసా జంగయ్య ఏకుల రవి గణేష్ పూర్ణం శ్రీకాంత్ సంపత్ పబ్బతి కరుణాకర్ తడకల జంగయ్య పాల్గొన్నారు.

## బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడిగా దన్నారం బాలు



**తలకొండపలి,అక్టోబరు 26ప్రభాతవార్త** కల్వకుర్తి అసెంబ్లీలో బహుజన సమాజ్ పార్టీ సన్నాహా సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎట్టి ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న రావడం జరిగింది. నాగన్న మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అన్ని సెగ్మెంట్లో పోటీకి అభ్యర్థులు సిద్ధం ఉండాలని పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఎన్నికల్లో మన పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షుడు బోనాసి రాంచంద్రర్ బహుజన సమాజ్ పార్టీ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గా దన్నారం బాలు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి యోసేపు కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జీ ఎట్టి ఆంజనేయులు మరియు సీనియర్ నాయకుడు గడ్డమీది వెంకటయ్య మండల ఇంచార్జీ అధ్యక్షుడు కావలి మహేష్ రమేష్ అనిల్ మహేష్ ప్రవీణ్ డోక్కు రాజు రేణుకా పారిజాతం పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌గా చంద్రశేఖర్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘం కమీషనర్‌గా బి.చంద్రశేఖర్ నియమితులయ్యారు. 2023 జూలై నుంచి ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి.సాబేర్‌ఆలీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ కమీషనర్ల బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బి.చంద్రశేఖర్‌ను ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కమీషనర్‌గా బదిలీ చేయగా ఇక్కడి నుంచి సాబేర్‌ఆలీని నిజాంపేట్‌కు బదిలీ చేశారు. ఈమేరకు సోమవారం కమీషనర్ సాబేర్‌ఆలీ నూతన కమీషనర్ చంద్రశేఖర్‌కు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## ముగిసిన రంగారెడ్డి జిల్లా బాలికల ఖోఖో శిక్షణ శిబిరం



**తలకొండపలి,అక్టోబరు 26ప్రభాతవార్త** 19వ తేదీనుంచి 27వరకు జెడ్పిహెచ్ఎస్ గట్టుఇప్పలపల్లి పాఠశాల ఆవరణంలో 43వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనుటకు రంగారెడ్డి జిల్లా బాలికల జట్టుకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 19మంది క్రీడాకారిణులు హాజరయ్యారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను చూపి జిల్లాకు పథకాలు తేవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములయ్య గ్రామపెద్దలు రేణురెడ్డి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేష్ సతీష్ హైమద్‌లు పాల్గొన్నారు.

### దీపావళి సంబరాలను దేదీప్యమానం చేయండి

సరైన పార్టీ అవసరాలతో మీ దీపావళి సంబరాలను మర్చిపోలేని జ్ఞాపకాలుగా చేయండి. మీరు పార్టీ బీట్స్ కోసం అన్వేషిస్తున్నా లేదాదీపావళి గెట్ టుగెదర్స్‌లో ఉత్తమంగా కనిపించాలని కోరుకున్నా శామ్‌సంగ్ మద్ద తుతో మరియు సోనీ ప్లేస్టేషన్ సహా మద్దతుతో అమేజాన్.ఇన్‌పై దివాలీ స్టోర్ మీకు అవసరమైన ప్రతిదిఅం దచేస్తోంది.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### వన్ సేవింగ్ బ్యాంక్ ఇండియా చైర్మెన్ లారెన్స్

**షాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని వన్ సేవింగ్ బ్యాంక్ ఇండియా చైర్మెన్ లారెన్స్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామంలో వన్ సేవింగ్ బ్యాంక్ ఇండియా, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వాలంటరీ అర్గనైజేషన్ సంయుక్తంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి ఆధ్వర్యంలో 500అశోక మొక్కలను నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కిష్టయ్య, మహేందర్‌రెడ్డి, రాంచెందర్‌రావు, రమేష్, గోపాల్, సత్తయ్య, కిష్టయ్య, శ్రీహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జెఎన్‌టియులో రక్తదాన శిబిరం




కళాశాలలో రక్తదానం చేసిన విద్యార్థికి ధృవపత్రం అందచేస్తున్న దృశ్యం

**చౌటకూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** సుల్తాన్‌పూర్ జెఎన్‌టియు కళాశాలలో యన్‌సిసి, సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఇండియల్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో విద్యను ఆర్జిస్తున్న 107 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ధృవపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి నర్సింహా, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, ఈసిఈ విభాగాధిపతి యన్ స్స్ అధికారి ఆచార్య రజనీష్, గవర్నమెంట్ జనరల్ అసుపత్రి సిబ్బంది డాక్టర్ వెంకట్‌రామ్, మెడికల్ అధికారి రాజు టెక్నికల్ సపోర్ట్ విజయ్ పిఆర్‌ఓ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిపల్లిలో పశువైద్య శిబిరం



గాంధాఇపల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాంధారిపల్లిలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి చేరుకున్న పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేశారు. రోగ నిరోధక శక్తి సామర్థ్యాన్ని పరీక్షించే నిమిత్తం టీకా ఇవ్వడానికి ముందుగానే రక్త నమూనాను సేకరించినట్లు సంగారెడ్డి సహాయ సంచాలకులు డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ సౌజన్యరెడ్డి, జూనియర్ వెటర్నరి ఎం సతీష్ కుమార్, ఖాజా సలావుద్దీన్, శివాజీ సురేష్, భూపాల్‌గౌడ్, సిబ్బంది యాదయ్య, బాలరాజ్, సయ్యద్ గోపాల మిత్ర షర్ఫుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

## మహారుద్రాభిషేకం పూజల్లో మాజీ ఎమ్మెల్యే



శేరిదామరగిద్దలో మహారుద్రాభిషేకంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరిదామరగిద్ద గ్రామంలో గ్రామానికి చెందిన మనూర్ సంగారెడ్డి నివాసంలో తమ్ముళూరు శ్రీశ్రీశ్రీ సద్గురు శివానంద చారి అప్పగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా రుద్రాభిషేకం పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ పాటిల్, కో-ఆప్షన్ సభ్యులు రఫీ, నాయకులు అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రేమ్ పాటిల్, శేరికర్ శరణప్ప, శివరాజ్, చింతల్ శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు సూర్య ప్రకాష్‌రెడ్డి, ఓంకార్‌రెడ్డి పాల్గొన్నారు.

## జారి పడితే నాకేంటి... ఏడుపాయ ఈఓ వింత వైఖరి...

**పాపన్నపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఇటీవల కురిసన వర్షాలతో ఏడుపాయల్లోకి కొన్ని ప్రాంతాల్లో వరదల మూలంగ పాకూరుపల్లి భక్తులు జారిపడుతున్నా కనీసం ఈఓ పట్టించుకున్న పాపన పోవడం లేదు. కార్యాలయం ఎదురుగా ఈ సంఘటన జరుగుతున్నా ఈఓ కంటి చూపు మేరలో ఉండి కూడా పట్టించుకోలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటిలోకి కాళ్లు కడుకునేందుకు శనివారం దిగితే పాకురు పట్టి ఉండటంతో భక్తులు జరిపడుతూ కానవస్తున్నా 10 గజాల దూరంలో ఉన్న ఈఓ తనకేం పట్టనట్లుగా చూసి చూడనట్లు ఉండిపోవడం తగదని భక్తులు హెచ్చరిస్తున్నారు. గాయాలకు గురైన భక్తులు ఓదార్చి నీటిలో పట్టిన పాకురును తొలగించాల్సి ఉండగా ఈఓ అవేమి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని భక్తుల ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



చౌటకూరులో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చౌటకూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఉమ్మడ పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండల కేంద్రమైన చౌటకూరు, కోర్పోలు గ్రామాల్లో జిల్లా సహకారం మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యవేక్షకులు వంశీగౌడ్, ముదిమాణిక్యంలో సొసైటీ చైర్మన్ మల్లన్నగారి దుర్గారెడ్డి కేంద్రాలను ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, సాధారణ రకానికి 2300, సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా 500 బోనస్ చెల్లించడం జరుగుతుందని, రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయులు గోవర్ధన్, సార గోవర్ధన్ ముదిరాజ్, వర్కల రమేష్, రామాగౌడ్, కైసర్, అత్కూరి రవీందర్, మంగలి మహేష్, తిరుపతిరెడ్డి, ఏఈఓ దత్తురాజ్, గౌని కిరణ్ పాల్గొన్నారు.

### ప్లంబర్ బాత్‌వేర్ నుంచి కొత్త కలెక్షన్

ఆ క్వాప్లంబింగ్స్ ప్రవేట్ లిమిటెడ్‌కు చెందిన భాత్‌వేర్ బ్రాండ్ ప్లంబర్ బాత్‌వేర్ తమ సరికొత్త ఎక్స్‌టీకా కుళాయిలు కలెక్షన్‌ని విడుదల చేసింది. సొగసైన డిజైన్ వల్ల ఇవి అందంగా కనిపిస్తాయని తెలిపింది. భాత్‌రూమ్‌లను కిచెన్‌లను ఆధునీకరించడానికి నలుపు రోజ్ గోల్డ్ షాం ఫైన్ గోల్డ్ తెలపు వంటి రంగులో ఇవి అందుబాలో ఉంటాయని తెలిపింది.



## వాలీబాల్ పోటీలకు వివిబిహెచ్ఎస్ క్రీడాకారిణీలు

**ఆమనగల్లు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే బాలికల రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా టోర్నీకీ ఆమనగల్లు పట్టణానికి చెందిన వివేకా విద్యాభారతి పాఠశాలకు చెందిన ఇద్దరు క్రీడాకారిణీలు ఎంపికైనారు. పాఠశాలకు చెందిన రీనాలీసా, తపస్విలు ఈనెల 25న వికారాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ స్కూల్ గేమ్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన 68వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన చూపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్) తరపున బరిలో దిగిన ఇద్దరు క్రీడాకారులు మెరుగైన ప్రదర్శనతో రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్టు అయ్యారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మహముద్‌లు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. క్రీడాకారిణీలు రీనా లీసా, తపస్విలను శాలువాతో సత్కరించి అభినందించారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడంతోనే విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ నేడు మా విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడానికి దోహద పడిందన్నారు. అభినందన కార్యక్రమంలో పీఈటీలు శంకర్, అంజులు పాల్గొన్నారు.

## సుస్థిర పాలన అందించడం బిజేపికే సాధ్యం

### బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్



కూలీలకు కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరిస్తున్న బిజేపి నాయకులు

**పెద్దేముల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** సుస్థిర పాలన అందించడం బిజేపికే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు యు,రమేష్ కుమార్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, బండపల్లి, ఖానాపూర్ గ్రామాలలో బిజేపి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఖానాపూర్ గ్రామ శివారు లోని పత్తి పోలాలలో పనిచేస్తున్న కూలీలను కలిసి వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తు వారిచే సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ బిజేపి అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల, ప్రాంతాల, ప్రజలు సంక్షేమంగా ఉన్నారని అన్నారు.మూడవసారి ప్రధానిగా మోడి ప్రజల విశ్వాసం పొంది ప్రపంచం మెచ్చిన నేతగా ఎదిగారని అన్నారు. మోడి చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకకాంగ్రెస్ కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తున్నారని, వారి ఆటలు ఒక సాగవని అన్నారు. రాహుల్ గాంధి ప్రజాదరణను కోల్పోయారని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హిందు దేవాలయాల మీద దాడులు జరగడం అత్యంత భాధకరమని విచారం వ్యక్తంచేశారు. మోడి చేస్తున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి ప్రజలు స్వచ్ఛందంగా బిజేపి సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు సందీప్‌కుమార్, యువమోర్చా నాయకులు రమేష్ సాగర్, నవీన్, గోపాల్‌రెడ్డి, అశోక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాకథాన్ వర్క్ షాప్, అంతర్గత పోటీలు నిర్వహణ



వర్క్‌షాపు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాలలోని ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం హ్యాకథాన్ వర్క్ షాప్ నిర్వహించారు. అలాగే అంతర్గత పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పి.రాజు మాట్లాడుతూ హ్యాకథాన్ వర్క్ షాప్‌తో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు ఒక వేదిక అవుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ ఎడిషన్, వివిధ సవాళ్ల కోసం సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుందన్నారు. హార్డ్‌వేర్ ఎడిషన్ విభిన్న సమస్య ప్రకటనల కోసం హార్డ్‌వేర్ ప్రోటోటైప్లు పరిష్కారాలను రూపొందించడం వంటివి కళాశాల స్థాయిలో ప్రదర్శన ఇవాల్సి ఉంటుందన్నారు, కళాశాలలో నిర్వహించిన అంతర్గత పోటీలలో 15 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బెనర్జీ, సమన్వయకర్త భాగ్యరెడ్డి, బొడ్డు రఘు, పిఆర్‌ఓ, హెచ్‌డిఎస్, ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరులో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కోడూరులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**పుల్‌కల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోడూరులో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ముదిమాణిక్ కోపరేట్ బ్యాంక్ చైర్మన్ దుర్గరెడ్డి, పుల్‌కల్ తహసీల్దార్ కృష్ణతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,అధికారులు రామచంద్రారెడ్డి, గోవర్ధన్, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, ఆతుకూరి రవీందర్, మహేష్, అనంత రాములు, భూమిరెడ్డి, కృష్ణ, మల్లేశం, నవీన్, రైతులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో కాంగ్రెస్‌పార్టీ కూటమి ఘన విజయం సాధిస్తుంది

### గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్



**శంషాబాద్,అక్టోబరు 26, ప్రభాతవార్త :** త్వరలో మహారాష్ట్రలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూటమి ఘనవిజయం సాధిస్తుందని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ మహారాష్ట్రలోని గచ్చిబౌలి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ఇంచార్జి బెల్లయ్య నాయక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం శంషాబాద్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ శివసేన శరత్ పవర్ నేతృత్వంలోని ఎన్సిపి కూటంగా ఏర్పడి శాసనసభ ఎన్నికల బరిలో దిగాయని తెలిపారు. తనకు కేటాయించిన పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఆశాజ్యోతి యువ నాయకుడు రాహు ల్‌గాంధీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వఏర్పడడం ఖాయమని బెల్లయ్య నాయక్ అన్నారు. అధికారంలో ఉన్న భారతీయజనతాపార్టీ ప్రభుత్వంపై మ హారాష్ట్రలో అదికారంలో ఉన్నకూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందుగా రూపొందించిన ఎన్నికల ప్రణా ళిక ప్రకారం క్షేత్రస్థాయి నుంచితన పథకాన్ని అమలు చేసుకుంటుందని అన్నా రు. ఈ సమావేశంలో లంబాడ హక్కులపోరాట సమితి రాష్ట్రనాయకుడు హను మంతు నాయక్ పాల్గొన్నారు.

## మహాద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**శంషాబాద్,అక్టోబరు 26, ప్రభాతవార్త :** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుంచి మదనపల్లి తండాకు వెళ్లే ప్రధాన రహదారిపై నిర్మించిన మహాద్వారాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. మండల పరిషత్ మాజీ వైస్ ఎంపిపి నీలా మోహన్‌నాయక్ 18 లక్షల సొంత నిధులతో నిర్మించిన సేవాలాల్ ముఖద్వారాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడారు.ఇంటి ముందు ముగ్గు ఇల్లాలి గొప్పతనాన్ని చాటుతుందని అదేవిధంగా గ్రామ ముందు ముఖద్వారం గ్రామ ప్రజల గొప్పతనాన్ని చాటుతుందన్నారు. దీనిని నిర్మించిన లీలామోహన్ నాయక్ స్థానిక సర్పంచ్ రవీందర్ నాయక్ దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ మండల సీనియన్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి దూడల వెంకటేష్‌గౌడ్ గుండాల కృష్ణగౌడ్ దేవరకొండ రమేష్‌యాదవ్ లంబాడ హక్కుల పోరాట సమితి నాయకుడు హనుమంతు నాయక్ మదనపల్లి మాజీ ఉపసర్పంచ్ పగడాల ఆంజనేయులు గౌడ్ పూసలపాటి యాదయ్యగౌడ్ గుర్గిళ్ళ రామనాథం జగన్‌గౌడ్ కోటేష్‌గౌడ్ రాజశేఖర్‌రెడ్డి ఆనంద్‌ముదిరాజ్ శ్రీకాంత్‌గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుకట్రాక్టర్ పట్టివేత

**ధారూర్,అక్టోబరు 26, ప్రభాతవార్త :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఫారెస్ట్ అధికారులు శనివారం పట్టుకున్నారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం మంచన్‌పల్లి గ్రామానికి చెందిన రమేష్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్‌ను తరలిస్తుండగా కోట్పల్లి కూడలి వద్ద వీధుల్లో ఉన్న ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.



## విద్యుత్ ఘాతానికి గురై పాడిగేదె మృతి

**కేశంపేట,అక్టోబరు 26, ప్రభాతవార్త :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడిగేదె మృతి చెందిన ఘటన శనివారం కేశంపేట మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో చోటుచేసుకుంది. అల్వాల గ్రామానికి చెందిన రైతు భోగ సత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిగానే తమ గేదెలను మేపేందుకు గ్రామ పరిసరాల్లోని కాళీ ప్రదేశానికి తీసుకెళ్తుండగా రోడ్డు పక్కనే ఎలాంటి రక్షణ లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలి లక్ష రూపాయల విలువ చేసే పాడిగేదె మృతి చెందిందని రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే పడిగేదె మృతి చెందడం జరిగిందని ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రైతు ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

## వ్యక్తి అదృశ్యం

**కేశంపేట,అక్టోబరు 26, ప్రభాతవార్త :** వ్యక్తి అదృశ్యమైన ఘటన కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కానునూర్ గ్రామానికి చెందిన తాళ్లబాల్‌రాజ్‌గౌడ్ (70) శనివారం ఉదయం 10 గంటలకు వ్యవసాయ పొలానికి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడని సాయంత్రం వరకు కూడా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారిని సంప్రదించగా ఎక్కడ కూడా తమ ఆచూకీ లభించలేదని శనివారం సాయంత్రం జజ్జుర్ల మండలంలోని గంగాపూర్ సేజి వద్ద సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో చూశానని ఒక హోటల్ యజమాని తెలిపారని ఆ తర్వాత అక్కడ వెతికినా అచూకీ లభించలేదన్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే 9010234681కు సమాచారం ఇవ్వాలని కోరారు. కుమారుడు శివశంకర్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

## పోలీస్‌ఫ్లాగ్‌డే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థులకు వా ్యసరచన పోటీ నిర్వహిస్తున్న ఎస్ఐ నర్సింహ్మా

**ఘట్‌కేసర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** పోలీస్‌ఫ్లాగ్‌డే సందర్భంగా పోలీసులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఘట్‌కేసర్‌లోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో ఘట్‌కేసర్ ఎస్ఐ నర్సింహ్మా ఆధ్వర్యంలో విచక్షణతో కూడిన మొబైల్‌ఫోన్ వాడకం, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే రెండు అంశాలపై వ్యాసరచన నిర్వహించగా 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈపోటీలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో బహుమతులను ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు.

## సంగారెడ్డిలో రక్తదాన శిబిరం

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు ఉన్నతాధికారి డిజిపి డాక్టర్ జితేందర్ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రక్తదాన శిబిరం, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి స్వయంగా రక్తదానం చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది, పట్టణ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానంతో కలిగే ప్రయోజనలపై ఎస్‌పి వివరించారు. పోలీసు శాఖ పనితీరు, జిల్లా ప్రజల రక్షణలో పోలీసు శాఖ అవలంబిస్తున్న విధానాలపై పట్టణంలోని ఆయా పాఠశాలలు, కళాశాలల్లో విద్యను అందు కుంటున్న 350 మంది విద్యార్థులకు ఓపెన్ హౌజ్ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ సంజీవరావ్, సంగారెడ్డి, జహీరాబాద్ డిఎస్‌పిలు సత్తయ్య గౌడ్, రామ్‌మోహన్‌రెడ్డి, సైబర్‌సెల్ డిఎస్‌పి వేణుగోపాల్‌రెడ్డి, ఏఆర్ డిఎస్‌పి నరేందర్, డాక్టర్ జ్యోతి, యస్‌బి సైబర్ సెల్ ఇన్స్‌పెక్టర్ రవి, యస్‌బి ఎస్ఐ యాదవరెడ్డి, ఆర్ఐలు రామరావ్, రాజశేఖ ర్‌రెడ్డి, డానియల్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లోన బ్లడ్ బ్యాంకు బాధ్యులు రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**బేగరి రాజు ఆల్ఇండియా అంబేద్కర్ యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులు**



మొయినాబాద్ చౌరస్తాలో గోడ పోస్టర్ విడుదల

**మొయినాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** హలో మాల ఛలో నాగర్ కర్నూల్ మాలల ఆత్మగౌరవ సభను విజయవంత చేయాలని గోడ పోస్టర్‌ను విడుదల చేశారు, శనివారం మొయినాబాద్ మండల చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సామాజివక వర్గం నాయకులు హలో మాల ఛలో నాగర్ కర్నూల్ మాలల ఆత్మగౌరవ సభ అదివారం మధ్యాహ్నం 2గంటలకు నాగర్ కర్నూల్ ఉమ్మడి మహబుబ్‌నగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించబడుతుందని, మాలలంతా ఏకమై పెద్ద ఎత్తున మన యొక్క ఆత్మ గౌరవసభను విజయవంత చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంఘం రాష్ట్రఉపాధ్యక్షులు బేగరి రాజు, సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు, ఏర్పుల మల్లేష్, సమత సైనికదళ్‌రంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు రామస్వామి, ఆల్ఇండియా అంబేద్కర్ సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు, పానగారి యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ పానగారి వాసు, సీనియర్ జర్నలిస్ట్ పానగారి సున్నపు ప్రవీణ్, వాలుపోస్టర్‌ను విడుదల చేస్తు పిలుపునిచ్చారు, మొయినాబాద్ మండల నాయకులు మాల రాజు, డి. క్రిష్ణ, రాంచెద్రి, చిల్కూర్ శ్రీనివాస్ బేగరి శ్రీనివాస్, నర్సింహులు, దండు నిర్సింహ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల నిర్వహణ భేష్ :డిఆర్‌డివో శ్రీనివాస్


**క్షేత్ర సహాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎపిడివో

**నవాబుపేట అక్టోబరు 26, ప్రభాతవార్త:** జాతీయమహాత్మగాంధీ ఉపాధి హామీ పనుల నిర్వహణ చిన్న చిన్న పొరపాట్లు మినహా బాగుందని డీఆడీవో శ్రీనివాస్ కితాబునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఈజీఎస్ సామాజికతనిఖీ నివేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 32 గ్రామపంచాయతీల్లో 2023,24 ఆర్థిక సంవత్సరం సామాజిక తనిఖీకార్యక్రమాన్ని నిర్వహించిన నివేధికను అధికారుల సమక్షంలో నివేధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర సహయకును కొందరు ఇష్టారాజ్యంగా వ్యవవహరించినట్లు తనిఖీలో తెలిం దని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. 1.56.900 లక్షల రూపాయలరికవరీ చేయాల్సి ఉన్నదని చెప్పారు. 25.500 రూపాయలు జరిమాన విధించినట్లు తెలిపారు. వీరు 30 రోజుల్లో జరిమానా సొమ్ము చెల్లించాలని సూచించారు. ఏపీడీసరళ, ఎంపీడీవో అనురాధ, ఓంబుడ్స్‌మెన్ రాములు, ఏపీఎం భార్గవి, ఎంపీవో విజయ్‌కుమార్, ఎస్ఆర్పీ రమేష్, ఏపీవో లక్ష్మీ, ఈసీజ్యోతి, గ్రావకార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి సుధీర్ బాబు



పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సిపి సుధీర్ బాబు

**ఆదిభట్ల అక్టోబరు26, ప్రభాతవార్త :** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్‌లను సిపి సుధీర్ బాబు సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అధికారుల, సిబ్బందుల పనితిరును సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లోని పరిసరాలను పరిక్షించి రికార్డులను పరి శీలి ంచారు. వీటితో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాప్ వంటి పలు విభాగాల పనితీరును సిసి టివి నిర్వాహణ వంటిఅంశాలను పరిగణలోకి తీసుకొని సమీక్షించారు. అనంతరం సిపి సుధీర్ బాబు మాట్లాడుతూ. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.

## కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి 35వ వర్ధంతి



గ్రామంలో చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

**యాచారం అక్టోబరు26, ప్రభాతవార్త :** యాచారం మండలం చింతపట్ల గ్రామంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా రథసారథులు కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి 35వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు.... పేద ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీ పద్ధతులు ప్రకారం రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ విస్తరణకు కామ్రేడ్ పాషా నరహరి పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. పేద ప్రజలకు పని కల్పించాలని కూలి పెంచాలని భూమి విముక్తి కల్పించాలని పోరాడిన గొప్ప వ్యక్తి అన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, శాఖ కార్యదర్శులు సిహెచ్ సత్యం, సభ్యులు అర్చన నరసింహ రమేష్, గణేష్, రమేష్, కాటంరాజు శేఖర్, జంగయ్య, శీను, యాదగిరి, నరసింహ, మల్లేష్ పాల్గొన్నారు.

## హలో మాల చలో నాగర్ కర్నూల్ విజయవంతం చేయండి

**యాచారం అక్టోబరు26, ప్రభాతవార్త :** హలో మాల చలో నాగర్‌కర్నూల్ మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సురమల్ల చెన్నయ్య పేర్కొన్నారు. మాడ్గుల మండల పరిధిలోని నాగిళ్ల గ్రామంలోఆదివారం నాగర్‌కర్నూల్‌లో నిర్వహించబోయే ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి అంటూ సమావేశం నిర్వహించి అంబేద్కర్, జగ్జీవన్ రావులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ...న్యాయమైన రిజర్వేషన్ల కోసం మాలలంతా ఏకమై కలిసికట్టుగా పనిచేసి రిజర్వేషన్లు వర్గీకరణ తిప్పికొట్టాలని పిలపునిచ్చారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేసినప్పుడే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణను ఏర్పాటు చేయాలని లేదంటే మానుకోవాలని అన్నారు. వడ్డమోని దశరథం, వడ్డమోని యాదయ్య, బందెల జగన్, వడ్డమోని భీష్మ, తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో నూతన గ్రంథాలయాన్ని నిర్మిస్తాం

**జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఎల్గంటి మధుసూధన్ రెడ్డి**



జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఎల్గంటి మధుసూధన్ రెడ్డి

**మొయినాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** మొయినాబాద్ గ్రామ పంచాయితీలో ఉన్న జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎల్గంటి మధుసుదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్, శనివారం మండలంలోని గ్రామ పంచాయితీకి అనుకోని ఉన్నటువంటి గ్రంథాలయాన్ని సందర్శించారు, ఇక్కడ ఉన్న గ్రంథాలయ బిల్డింగ్ పాతబడిపోయిందని, మొయినాబాద్ మండలంలోనే పెద్దగా ఉండాల్సిన లైబ్రరి ప్రస్తుతం పాడయిపోయి ఉంది, పూర్తిగా గ్రంథాలయాన్ని పరిశీలించిన మధుసుదన్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల చౌరస్తా, ఎడ్‌కార్టర్‌లో ఉన్న గ్రంథాలయంలో సరైన వసతులు లేవని, ఇక్కడ ఉన్న యువతకు ప్రభుత్వ ఉద్యోగాలకు పోటి పడుతున్న వారికి, చదువుకోవడానికి అనువుగా లేదని సరైన పొస్తకాలు లేవని శాబాద్ దర్శన్, నాతో మాట్లాడి మా గ్రామ గ్రంథాలయన్ని పరిశీలించాలని కోరారన్నారు, ఇక్కడ దర్శన్ చెప్పినట్లు మండల ఎడ్క్వార్టర్‌లో ఎప్పటికైన అన్ని వసతులు, ఇంటర్‌నేట్, అధునాతన పద్ధతిలో నూతన గ్రంథాలయం ఎంతో అవసర ముందన్నారు, ఇక్కడ ఉన్నటువంటి బిల్డింగ్ పాతబడిందని, ఇదే స్థలంలో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని, పార్కింగ్, వసతులు, విద్యార్థులకు, పోటి పరీక్షలకు చదువుతున్న ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా అనువుగా ఉండే రెండంతస్తుల భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఉదని, కచ్చితంగా అన్ని గ్రామాల ప్రజలు వచ్చి చదువుకోవడానికి అనువుగా ఉండే విధంగా నూతన భవనాన్ని ఏర్పాటుచేసి, త్వరలోనే అన్ని అదునాత సదుపాయలు కల్పించే విదంగా నూతన గ్రంథాలయం ఏర్పాటుచేస్తామని హమి ఇచ్చారు, ఈ కార్యాక్రమంలో శాబాద్ దర్శన్ కాంగ్రెస్ టిపిసిసి మెంబర్, మందాడి చెంద్రారెడ్డి, వ్యవసాయ బ్యాంక్ చైర్మెన్, గ్రామ కార్యదర్శి, కొండల్ తదితరులు పాల్గొన్నారు,

# చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో పల్లకిసేవ

**ఆలయ అభివృద్ధికి 15వేల ఆర్థిక సాయం చేసిన శ్రీనివాస్‌గౌడ్**



పూజలు చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, జ్యోతి దంపతులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 26)** :రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీపరిధిలోనిసోలీపూర్ చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకిసేవను వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామజయరామ జయజయ రామ నినాదాలతో భక్తులు పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు రఘుపతి శర్మ, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునిల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బ్యాంకు ఉద్యోగి పెద్దాపురం శ్రీనివాస్ గౌడ్ తన తల్లి వసంత జ్ఞాపకార్థం దేవాలయఅభివృద్ధికి 15వేల రూపాయల ఆర్థికసాయం అంది ంచారు. ఈ సందర్భంగా పి. శ్రీనివాస్‌గౌడ్, జ్యోతి దంపతులు తమకుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన శ్రీనివాస్ గౌడ్, జ్యోతి దంపతులను దేవాలయ కమిటీసభ్యులు శ్రీశైలంగౌడ్ కృతజ్ఞతలు తెలిపి పూల మాలలతో సన్మానించారు. పులిమామిడి శ్రీశైలం గౌడ్, వసంత రావు, అన్నారం రఘుగౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, బచ్చన్న, కిషన్‌నాయక్, రాఘవేందర్, సుప్పనర్సింలు, శ్రీనివాస్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణచారి, శంకర్ గౌడ్, యాదగిరి, పి. ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్‌రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీవార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన, భక్తబృందం, మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తా



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపి డా. మల్లురవి, ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ నాయకులు

**నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డా. మల్లురవి**

**కడ్తాల్, అక్టోబరు 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం తనవంతు కృషి చేస్తానని నాగర్‌కర్నూల్ ఎంపి డా.మల్లురవి అన్నారు. శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వశాఖ కమిటి సభ్యుడిగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లురవి నియమితులైన సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.వంశీకృష్ణతో కడ్తాల్ మండల కేంద్రంలో పర్యటించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు నియమితులైన డా. మల్లురవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అన్ని నియోజకవర్గాలను అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సామాజిక తెలంగాణ నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన, ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు శ్రిపాతి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసి ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షుడు రామకృష్ణ, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రామచందర్ నాయక్, జిల్లా నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, అద్దాల రాములు, మలే మల్లేష్, సత్యంయాదవ్, యాదయ్య, మల్లయ్య, బిక్షపతి, మంకి శ్రీను, లక్పతి నాయక్, శేఖర్, క్యామ రాజేష్, శ్రీకాంత్, నరేష్, ఇమ్రాన్‌బాబా, సురేష్, సేవ్యా పాల్గొన్నారు.


## దళితులకు అన్యాయం చేస్తే సహించేది లేదు



బారికేడ్లను అప్పగించిన స్కూల్ యాజమాన్యం

**పెద్దేముల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** దళితులకు అన్యాయం చేస్తే సహించేదిలేదని యంఆర్‌పిఎస్ జిల్లాఅధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ హెచ్చరించార ు. మాదాసి, మాదిరి కుర్వకులానికి ఎస్‌సి సర్టిపికేట్లు ఇవ్వరాదంటు శనివారం దళితసంఘాల నాయకులతో కలిసి తహసిల్దార్ కిషన్‌కు వినతిపత్రంఅందజేశారు.. ఎస్‌సి సర్టిపికేట్ పొందేందుకు కుర్వ కులానికిఎటువంటి అర్హతలేదని, అంతేగాకుండా ప్రభుత్వ జీఓ కూడా లేదని అన్నారు. గత చరిత్రలో అలాంటి ఎస్‌సి సర్టిపికేట్లు ఇవ్వలేదని, ప్రభుత్వ ఆదేశాలు కూడా లేవని అన్నారు. ఎస్‌సి సర్టిఫికేట్ జారీచేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చ రించారు. దళితసంఘం నాయకులు సి.అనంతయ్య, ఎస్.గోపాల్, పెంటప్ప, బాలప్ప, వెంకటయ్య, అంతప్ప, సి.రత్నం, సి.రాములు కిరణ్, శ్రీనివాస్, అశోక్, అనిల్, ఎల్లప్ప పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న వివేకానందా స్కూల్ యాజమాన్యం




మండల కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**పెద్దేముల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** వివేకనందా స్కూల్ యాజమాన్యం బారికేడ్లు అప్పగించి తమ ఉదారతను చాటుకున్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో గల వివేకనందా స్కూల్ యాజమాన్యం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు నాలుగు బారికేడ్లను అప్పగించినట్లు ఎస్ఐ గిరి తెలిపారు. ప్రమాదాలు జరుగకుండా అక్కడక్కడ బారికేడ్లను ఏర్పాటు చేయడానికి పాఠశాల యాజమాన్యం వాటిని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించడం అభినందనీయమని ఎస్ఐకొనియాడారు. వివేకనందా పాఠశాల యాజమాన్యంను ఆదర్శంగా తీసుకోని మరికొందరు ముందుకు రావాలని అన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**పెద్దేముల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పెద్దేముల్ ఎస్ఐ గిరి తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించి ఆయుదాలపై. చట్టాలపై, పోలీసు వ్యవస్థ పనితీరు, పోలీసులు నిర్వర్తించే విధుల పట్ల క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్.గిరి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు పోలీస్ వ్యవస్థ పనితీరు, పోలీసు విధులపట్ల వివిధరకాల చట్టాలపై, ఆయుదాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

## మాలల ఆత్మీయ సమ్మేళం విజయవంతం చేయండి

**-సురమల్ల చెన్నయ్య**

**యాచారం అక్టోబరు26, ప్రభాతవార్త :** హలో మాల చలో నాగర్‌కర్నూల్ మాలల ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సురమల్ల చెన్నయ్య పేర్కొన్నారు. మాడ్గుల మండల పరిధిలోని నాగిళ్ల గ్రామంలో ఆదివారంనాగర్‌కర్నూల్‌లో నిర్వహించబోయే ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి అంటూ సమావేశం నిర్వహించి అంబేద్కర్ ,జగ్జీవన్ రావులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ. న్యాయమైన రిజర్వేషన్ల కోసం మాలలంతా ఏకమై కలిసికట్టుగా పనిచేసి రిజర్వేషన్లు వర్గీకరణ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేసినప్పుడే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణను ఏర్పాటు చేయాలని లేదంటే మానుకోవాలని అన్నారు. వడ్డమోని దశరథం, వడ్డమోని యాదయ్య, బందెల జగన్, వడ్డమోని భీష్మ, పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 26, (ప్రభాతవార్త):** ఈ నెల 31వ తేదిన నిర్వహించనున్న ఏఐటీయుసి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1920 అక్టోబర్ 31న బాంబె నగరంలో ఏఐటీయుసి ఆవిర్భావం జరిగిందని అన్నారు. నాటినుంచి నేటి వరకు ఎన్నో ఉద్యామాలు చేసి పేదల పక్షాణ నిలిచినట్లు పెర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, చిన్నయ్య, రమేష్, కృష్ణ, షబ్బీర్, గోపాల్, శంకర్, జానయ్య పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



బిజెపి సభ్యత్వ నమోదు చేస్తున్న కక్కునూరు వెంకటేష్ గుప్త

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 26, (ప్రభాతవార్త):** బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్‌గుప్త అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోనిర్వహించినబిజెపి సభ్యత్వనమోదుకార్యక్రమంలో పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు చేసుకునేందుకు యువత ఎంతో ఆసక్తి చూపుతున్నారని అన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యాక్షుడు కమ్మరి భూపాలచారి, జిల్లా సభ్యత్వ కో కన్వినర్ మనోహర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కుర్మయ్య, అనిల్, రామ్‌లక్ష్మణ్, రాజు, వెంకటేష్, రాముపాల్గొన్నారు.

## కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 26) :** షాద్‌నగర్ పట్టణంలో నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ పరిశీలించారు. సాంకేతిక నిపుణులను కలుసుకొని వారితో నిర్మాణానికి సంబంధించిన పలువిషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక నాయకులు ఉన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన రవిశేఖర్‌రెడ్డి

**కొడంగల్, అక్టోబర్ 26ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిఎనుముల రేవంత్‌రెడ్డిని కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పివి, రవిశేఖర్‌రెడ్డి కలిశారు. శనివారం స్వంతనియోజకవర్గం కొడంగల్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



దేవాలయ ప్రాంగణంలో మొక్కను నాటిన ఛైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 26,** ప్రభాత వార్త: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని పోచారం మునిస్సపల్ ఛైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని యంనంపేట్ శ్రీ భూనీళ సమేత రంగనాయకస్వామి, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శనివారంవనమహోత్సవంకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మొక్కనాటి నీళ్లు పోశారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేకపూజలునిర్వహించి పల్లకిసేవ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైస్ ఛైర్మన్ రెడ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, నర్రి ధనలక్ష్మి కాశయ్య, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, ఎస్. రవీందర్ గౌడ్, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, ఎ. శైలజాబాల్ రెడ్డి, నల్లవెల్లి లక్ష్మీశేఖర్ ముదిరాజ్, ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ అంజన్ రెడ్డి, నాయకులు అబ్బవతి నర్సింహ, జితేందర్ నాయక్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, సంతోశ్ నాయక్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 6వ రోజు గ్రూప్1 పరీక్ష ప్రశాంతం



సెంటర్‌లను సందర్శించిన తహసీల్దార్ గౌతమ్ కుమార్

**మొయినాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** గత ఐదు రోజులుగా కొనసాగుతున్న గ్రూప్1 పరీక్షలు 6 వర రోజు కూడ ప్రశాంతంగా నడుస్తున్నాయని మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్ అన్నారు, ఆయన శనివారం పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షలు ఎలా కొనసాగుతున్నాయని, ఎలాంటిఇబ్బందులు, జరగకుండా, ఎప్పటికప్పుడు తెలుసు కుంటు న్నామని తెలిపారు, 6వరోజు గ్రూప్ 1 పరీక్షకు హజరయిన విద్యార్దుల యొక్క వివరాలను వెల్లడించారు, విద్యాజోతి ఇంజనీరింగ్ కళాశాల సెంటర్‌కోడ్ : 29 మొత్తం 984 మందికి గాను 579 మంది విద్యార్థులు హజరయ్యారు, 405 మంది గైరజరయ్యారు, సెంటర్ కోడ్ : 30 జోగిన్‌పల్లి బి.ఆర్ ఇంజనీరింగ్ కళశాలలో 816 మందికి గాను 445 మంది హజరయ్యారు, 371 మంది ఆబ్‌సెంట్ అయ్యారు, సెంటర్ కోడ్ :31 సెంటర్ ఎ. కెజీరెడ్డి ఇంజనీరింగ్ కళశాలలో 600 మందికి గాను హజరుకావాల్సిఉండగా, కేవలం 359 మంది హజరయ్యారు, 241 మంది ఆబ్‌సెంట్ అయ్యారు, సెంటర్ కోడ్ :32, కేజిరెడ్డి ఇంజనీరింగ్ కళశాల సెంటర్, బి.లో 600 మందికి గాను 349 మంది హజ ర య్యారు, 251 మంది ఆబ్‌సెంట్ ఆయ్యారని తెలిపారు. తహసీల్దార్, ఆర్ఐ సుజిత్‌రెడ్డి, పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును విస్తృతం చేయండి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



సభ్యత్వ నమోదులో ప్రజలతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 26) :** బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బీజేపీ సభ్యత్వాలలో భాగంగా రెండవ రోజు శనివారం బీజేపీ సభ్యత్వ ప్రముఖ్ ఇస్నాతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మధురాపూర్, వెలిజర్ల, కొండన్నగూడ, దూసకల్ గ్రామాల్లో చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ సభ్యత్వం స్వీకరించి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను గెలిపించుకోవాలని అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు చేగు సుధాకర్, కరెడ్ల నరేందర్ రెడ్డి, అభిగౌడ్, నారాయణ రెడ్డి, ప్రవీణ్, యాదయ్య, మల్లేష్, లక్ష్మణచారి, పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీపీ



బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిపి తదితరులు

**కొడంగల్, అక్టోబరు 26ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్ మాజీ ఎంపీపీ కన్నం దయాకర్‌రెడ్డి కాంగ్రేస్‌కు గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం హైద్రాబాద్‌లో తెలంగాణా భవన్‌లో మాజీమంత్రి కేటీఆర్ సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. మాజీ ఎంపీపీతో పాటు బీఎస్పీ కొడంగల్ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి నర్మద కిష్టప్ప తన అనుచరులతో మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. అంతకుముందు అమె బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సలీం, దౌల్తాబాద్ మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, నారాయణపేట్ మాజీ గ్రంధాలయ ఛైర్మేన్ శ్యాసం రామకృష్ణ తదితరులున్నారు.

## బాధితునికి సన్‌రైజ్ ట్రస్టు ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, అక్టోబరు26, ప్రభాతవార్త:**ఘట్‌కేసర్‌మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ దత్తాత్రేయనగర్‌కాలనీకి చెందినపొటోగ్రాఫర్‌మీసాల సత్యనారాయణ రోడ్డుప్రమాదంలో గాయపడి దినావస్థలో ఉండటంతో సన్‌రైజ్ ట్రస్టు ద్వారా శనివారం అతనికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. గత ఆర్థికపాయం కోస ం సన్‌రైజ్ ట్రస్టు సభ్యులుఅల్వా వీరారెడ్డిని ఆశ్రయించగా అతని ఇంటికి వెళ్లి సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రూ.10 వేల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. ట్రస్టు సభ్యులు వై.సుందర్‌రావు, ఎం.శ్రీకాంత్, ఎ.వీరారెడ్డి, డి.ఐలయ్య, రామయ్య, బి.మధుసూధన్‌రెడ్డి, ఎ.రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.